




# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 8 సంచిక : 340

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

బుధవారం 23 ఏప్రిల్ 2025


## ఢిల్లీలో కేంద్రమంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ


- రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులకు సాయం అందించాలని కోరిన సీఎం



కేంద్ర హెూం శాఖామంత్రి అమిత్ షా తో సమావేశమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.



కేంద్ర న్యాయ శాఖామంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ తో భేటీ అయిన సీఎం చంద్రబాబు





**ఢిల్లీ, కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టులు, కేంద్ర పథకాలపై కేంద్ర మంత్రులతో మంగళవారం చర్చించారు. విదేశీ పర్యటన ముగించుకుని సోమవారం రాత్రి ఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు...నలుగురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు. ముందుగా కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ తో భేటీ అయిన చంద్రబాబు జల్ జీవన్ మిషన్ పథకానికి కేంద్ర నిధుల మంజూరుపై చర్చించారు. కేంద్ర పథకమైన జల్ జీవన్ మిషన్ ను రాష్ట్రంలో విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలని భావిస్తున్న ముఖ్యమంత్రి....ఈ పథకానికి నిధుల విడుదలపై కేంద్ర మంత్రితో చర్చించారు. అదే విధంగా రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపైనా కేంద్ర జలశక్తి మంత్రికి వివరించి...ఈ ప్రాజెక్టుకు సాయం చేయాలని కోరారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే కలిగే ప్రయోజనాలు ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. అదే విధంగా కేంద్ర అటల్ భూజల్ యోజన్ కార్యక్రమంపై భేటీలో చర్చించారు. భూగర్భ జలాల వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించిన సిఎం...ఈ కార్యక్రమానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం న్యాయ శాఖా మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ తో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. కర్నూలులో హై కోర్టు బెంచ్ అంశంపై ఆయనతో చర్చించారు. బెంచ్ ఏర్పాటుకు అవసరమైన కార్యాచరణ అమలు చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూష్ గోయల్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు...అమెరికా సుంకాల కారణంగా రాష్ట్రంలో ఆక్వా రంగంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. భారతదేశ సీ ఫుడ్స్ పై విధించిన 26 శాతం సుంకాలు ఏపీలోని ఆక్వా రంగానికి తీవ్ర నష్టం చేస్తున్నాయని సిఎం వివరించారు. ఈ విషయంలో అమెరికాతో చర్చించి ఆక్వా రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు. దీని కోసం తీసుకోవాల్సిన స్వల్ప కాలిక, మధ్యస్థ, దీర్ఘకాలిక చర్యల గురించి పలు ప్రతిపాదనలు సూచించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను అమిత్ షాకు సీఎం చంద్రబాబు వివరించి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ భేటీ లలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు పాల్గొన్నారు.







కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి పీయూష్ గోయల్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు .
భేటీలో పాల్గొన్న కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు , చంద్రశేఖర్ , ఎంపీలు.

## వడదెబ్బ కారణంగా ఏ ఒక్కప్రాణం పోకూడదు

- గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరివల్లే ఏపీకి విపత్తులు
- హెూంమంత్రి అనిత సమీక్ష





**అమరావతి,కలంకౌంటర్ :** వడగాల్పులు, రాబోయే వర్షాకాలానికి సంసిద్ధతపై చర్చ సమీక్షలో హెూం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగల పూడి అనిత కామెంట్స్ వాతావం-ణ మార్పులకు తగ్గట్లు అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలి ప్రణాళికతో సమయం నిర్దేశించుకుని ముందుకెళ్లాలి రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగి వడగాల్పులు ఎక్కువగా ఉండే అవకాశం గతేడాది నంద్యాలలోని గోస్పాడులో అత్యధికంగా 47.7డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి 2025 ఏప్రిల్‌లో పల్నాడు జిల్లా నరసరావుపేటలో 43.7 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదు 2014,15,16 సంవత్సరాల్లో అత్యధికంగా 49.1, 50.3,48.6 డిగ్రీల ఉష్ణోగ్రత మోదు తాగునీటి అవసరాలపై హెూంమంత్రి అనిత ఆరా పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపిన సీడీఎంఏ డైరెక్టర్ సంపత్ 100 రోజుల యాక్షన్ ప్లాన్ తో ముందుకెళుతున్నట్లు తెలిపిన సీడీఎంఏ డైరెక్టర సంపత్ రాబోయే రోజుల్లో వడగాల్పులకు గల అవకాశాలపై హెూంమంత్రి ఆరా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో నీటి నిల్వ చేసినట్లు తెలిపిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు 92 మండలాలను ముందస్తుగా గుర్తించి ఆ ప్రాంత ప్రజలకు నీటి కష్టాలు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడి పాఠశాలల్లో నీటితో పాటు, ఎన్జీవో,విరాళాల ద్వారా మజ్జిగ పంపిణీ వడగాల్పుల ద్వారా వడదెబ్బ బారిన పడిన వారి చికిత్స కోసం 5,145 పడకలను, 768 అంబులెన్సులు, సిద్ధం చేయడమే కాకుండా వైద్యులకు తగు శిక్షణనిచ్చి అప్రమత్తంగా ఉంచినట్లు పేర్కొన్న వైద్యశాఖ అధికారి వడదెబ్బ మరణాలు లేకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించిన విపత్తు నిర్వహణ శాఖ మంత్రి అనిత ఎండలు, వడగాల్పులపై అవగాహన పెంచాలన్న విపత్తు నిర్వహణ శాఖ మంత్రి సచివాలయం, వార్డు సచివాలయం, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను అప్రమత్తం చేసినట్లు వివరించిన విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ రాష్ట్రవ్యాప్తంగా 20 నగరాలలో వడగాల్పుల అప్రమత్తత దిశగా యాక్షన్ ప్లాన్ సిద్ధం వడాల్పులతో మృతి చెందిన వారికి రూ.4 లక్షల పరిహారం ముందస్తు వర్షాలు వస్తే జలవనరుల శాఖ అప్రమత్తంగా ఉండాలన్న మంత్రి అనిత బుడమేరు వరదల వంటి ఇబ్బందులు రాకుండా సంసిద్ధంగా ఉండాలన్న హెూంమంత్రి అనిత విపత్తు నిర్వహణ శాఖ నుంచి పూర్తి సహకారం ఉంటుందని వెల్లడి ప్రజా క్షేమం కోసం అధికారులంతా నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. గత ప్రభుత్వంలో డ్రైనేజ్ వ్యవస్థ, వంతెనలు, ఇరిగేషన్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టకపోవడమే విపత్తుల కు కారణం. గ్రామస్థాయిలో ఆపదమిత్రలను సంసిద్ధంగా ఉంచాలని ఎస్డీఆర్ఎఫ్, ఫైర్ విభాగానికి ఆదేశాలు ప్రమాదాలు సంభవించినపుడు గోల్డెన్ అవర్ లో వీలైనన్ని ప్రాణాలు కాపాడాలి. ఆపదమిత్రలకు శిక్షణనిచ్చి సీపీఆర్ సహా మెళకువలు నేర్పడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి ప్రాణాలు కాపాడడం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టే ఫైర్, ఎస్డీఆర్ఎఫ్ విభాగాలకు ఆర్థిక సాయం పెంపుపై చర్చ. హాజరైన విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.జయలక్ష్మి, ఏపీఎస్డీఎంఏ ఎండీ రోణంకి కూర్మనాథ్, కార్మిక శాఖ అడిషనల్ సెక్రటరీ గంధం చంద్రుడు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ (సీడీఎంఏ) పి.సంపత్, అగ్నిమాపక సంస్థ ఆర్ఎఫ్ఓ జిలాని, ఏపీఎస్డీఆర్ఎఫ్ ఐజీ రాజకుమారి, ఎన్టీఆర్ కమిషనరేట్ డీసీపీ కేజీవి సరిత, డిజాస్టర్ మేనేజ్ మెంట్ కార్పొరేషన్ ఈడీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డిస్కంల బలోపేతం, సుస్థిరాభివృద్ధి దిశగా విద్యుత్ రంగం

- విద్యుత్ శాఖ మంత్రుల సమావేశంలో కీలక చర్చ

**విజయవాడ,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవాడ నోవాటెల్ హెూటల్లో విద్యుత్ రంగ సంస్కరణలపై వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యుత్ శాఖ మంత్రుల 4 వ సమావేశం మంగళవారం నాడు జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర



విద్యుత్ శాఖ సహాయ మంత్రి పాద యస్సో నాయిక్ అధ్యక్షత వహించారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి విద్యుత్ శాఖ మంత్రులు, సీనియర్ అధికారులు హాజరయ్యారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు. డిస్కంలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు, సుస్థిరాభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యుత్ రంగంలో కీలక సంస్కరణల అమలుకు నాంది పలికినట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి పాద యస్సో నాయిక్ మాట్లాడుతూ విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక స్థితి, యాజమాన్య, నిర్వహణ సమస్యలను అధిగమించడానికి సమన్వయంతో సంస్కరణలు చేపట్టడం ఆవశ్యకమని అన్నారు. దీని కోసం రెగ్యులేటరీ

- 2లో







# డిస్కంల బలోపేతం, సుస్థిరాభివృద్ధి దిశగా విద్యుత్ రంగం

(మొదటిపేజీ తరువాయి)




సంస్కరణలు, రుణ పునఃరూపకల్పన, పునరుత్పాదక విద్యుత్ ఇంటిగ్రేషన్, విద్యుత్ స్టోరేజి పరిష్కారాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి విద్యుత్ పంపిణీ వ్యవస్థల బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా టారిఫ్ ల సమీక్ష తోపాటు ఏపీటిఈఎల్ లాంటి సంస్థలను శక్తివంతం చేయడం, టారిఫ్ ఆర్డర్లు, నెట్ మీటరింగ్ విధానాలను సరళీకృతం చేయడం లాంటి చర్యలను చేపట్టడం ద్వారా డిస్కంలను నష్టాల బారి నుంచి గట్టెక్కించవచ్చని సూచించారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ విస్తరణకు రూపొందించాలని పేర్కొన్నారు. స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించాలని పేర్కొన్నారు. రాజస్థాన్ విద్యుత్ శాఖ మంత్రి హీరా లాల్ నగర్ మాట్లాడుతూ రాజస్థాన్ లో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా 2025-26 నాటికి 36,700 మెగావాట్ల రూఫ్ టాప్ సోలార్ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే 77 లక్షల మందికి పైగా వినియోగదారులకు నెలకు 150 యూనిట్ల వం-కు ఉచితంగా విద్యుత్ అందించడానికి చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. మహారాష్ట్ర మంత్రి మేఘన సకోరే బోర్డికర్ మాట్లాడుతూ మహావితరణ సంస్థ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందన్నారు. విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడానికి మరియు స్థిరమైన పరిష్కారాలకు మద్దతు ఇవ్వడానికి మహారాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఉత్తరప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి అరవింద్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్ కు తగిన విద్యుత్ పంపిణీ వ్యవస్థను నిర్మించాలంటే పెద్ద మొత్తంలో పెట్టుబడులు అవసరమని ఇందుకు తక్కువ వడ్డీరేట్లతో ఋణం అవసరమని పేర్కొన్నారు. అధిక ఉత్పత్తి ఖర్చును తగ్గించాలని, బొగ్గు కేటాయింపులను ఆచరణాత్మక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ విద్యుత్ రంగానికి అవసరమైన ఆర్థిక స్థిరత్వం కోసం వ్యయాధారిత టారిఫ్ విధానం అనివార్యమని స్పష్టం చేశారు. అదే విధంగా ఆర్థిక భారం తగ్గించేందుకు డిస్కంలు చేసిన అప్పులపై వడ్డీ రేట్లు తగ్గించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీసీఎల్ (మధ్యప్రదేశ్) ఎండీ అవినాష్ లావానియా, ఏఐడీఏ (ఆల్ ఇండియా డిస్కమ్స్ అసోషియేషన్) మరియు మాజీ ఇంధన శాఖ కార్యదర్శి, భారత ప్రభుత్వం డీజీ అలోక్ కుమార్, కేంద్ర ఇంధన శాఖ సంచాలకులు ప్రణవ్ తయల్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అలీ షా, ప్రైవేట్ కార్యదర్శి, మహేశ్ జివాడే, జేఎస్, మినిస్ట్రీ ఆఫ్ పవర్ శశాంక్ మిశ్రా, ఏపీ ట్రాన్స్ కో జేఎండీ కీర్తి చేకూరి, ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ ఏకేవీ భాస్కర్, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఇతర ప్రతినిధులు, తదితరలు పాల్గొన్నారు.

# గద్దర్ సినిమా అవార్డుల ఫంక్షన్ నభూతో న భవిష్యత్తు అన్నట్టు జరపాలి

- తెలంగాణ రాష్ట్రంలో గద్దర్ పుట్టడం మన అదృష్టం.. రాష్ట్ర ఆవిర్భావానికి పునాది వేశారు
- గత 10 ఏళ్ళు సినీ పరిశ్రమ నిరాదరణకు గురైంది
- కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే సినీ పరిశ్రమకు ప్రోత్సాహం
- గద్దర్ సినిమా అవార్డుల జ్యూరీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,కలంకౌంటర్ :** గద్దర్ సినిమా అవార్డుల ఫంక్షన్ కార్యక్రమాన్ని నభూతో నా భవిష్యత్తు అన్నట్టుగా జరపాలి అందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూ-ర్ణ సహకారం ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భరోసా ఇచ్చారు. మంగళవారం ఎల్.వి. ప్రసాద్ సినీ ల్యాబ్ లో నిర్వహించిన గద్దర్ అవార్డుల జ్యూరీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ స్థాయిలో సినిమా అవార్డుల ఫంక్షన్ ఏ విధంగా నిర్వహిస్తారో అందుకు ఏమాత్రం తగ్గకుండా గద్దర్ సినిమా అవార్డుల కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాదులో నిర్వహించబోయే గద్దర్ చలనచిత్ర అవార్డుల ఫంక్షన్ గురించి ప్రపంచవ్యాప్తంగా మాట్లాడుకునేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని కమిటీ సభ్యులు, అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. గత పది సంవత్సరాలు రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ నిరాదరణకు గురైంది అన్నారు. 2011లో చలనచిత్ర అవార్డుల పంపిణీ కార్యక్రమం నిలిచిపోయి ప్రోత్సాహం కరువైంది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గద్దర్ పుట్టడం మన అదృష్టం, దశాబ్దానికి ఒకరు అలాంటి మహానుభావులు పుడతారు అని కీర్తించారు. తెలంగాణ సంస్కృతి, గుండె చప్పుడును విశ్వవ్యాప్తం చేసిన మహానుభావుడు గద్దర్ అని తెలిపారు. తెలంగాణ సంస్కృతి భావజాలాన్ని రాష్ట్రానికి దేశానికి ప్రపంచానికి స్పష్టమైన మార్గంలో గద్దర్ ప్రచారం చేశారని వివరించారు. ఆయన బానిని చిన్నపిల్లలు నుంచి ముసలి వాడి వం-కు అనుకరించారని తెలిపారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర సాధన డిమాండ్తో గద్దర్ పాదయాత్ర చేసి ప్రత్యేక రాష్ట్రానికి నాంది పలికారని వివరించారు. ఎక్కడో ఉన్న చిత్ర పరిశ్రమను కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్కు తరలించి ప్రోత్సహించింది అన్నారు. చిత్ర పరిశ్రమను తరలించి ప్రోత్సాహకాలు అందించడమే కాదు, సినీ పరిశ్రమ లో పనిచేసే వారికి ఇళ్ల స్థలాలను సైతం కేటాయించాం అన్నారు. సమాజంలో అభివృద్ధి, విలువలను ప్రోత్సహించేది మీడియానే, మీడియాను కాపాడుకునే బాధ్యత పాలకులపై ఉంది అన్నారు. ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలకు బాధ్యత గల ప్రభుత్వాలు బలమైన సినిమా రంగం ద్వారానే సమాజానికి సందేశం ఇవ్వాలి అని ముఖ్యమంత్రి తో పాటు యావత్ క్యాబినెట్ నిర్ణయించి దశబ్ద కాలంగా ప్రోత్సాహకానికి నోచుకోని సినీ రంగానికి చేయూతనివ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. భవ బంధాలు, రాగద్వేషాలకు అతీతంగా అవార్డులకు సినిమాలను ఎంపిక చేయాలని జూరీ సభ్యులను డిప్యూటీ సీఎం కోరారు. సినిమా అవార్డులతో పాటు సినీ పరిశ్రమకు కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టిన వ్యక్తుల పేరిట అవార్డులు ఇస్తున్నాం, ఇవి భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలి అన్నారు.

# బ్రాహ్మణులు ఐక్యతతో వుండాలి

- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య



**విజయవాడ,కలంకౌంటర్ :** రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర కార్యవర్గ సమావేశం నకు విజయవాడకు మచిలీపట్నం నుండి రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన నాయకులు ఏ ఆర్ కె మూర్తి, పి. వి. ఫణి కుమార్, ఎం. సుబ్రహ్మణ్యం, లొల్ల కుటుంబ శాస్త్రి తదితరులు వెళ్లి రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ. బ్రాహ్మణులు ఐక్యతతో ముందుకు వెళుతూ హక్కులు సాధించుకోవాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్క బ్రాహ్మణ కుటుంబానికి రాష్ట్రంలో చెరువ చేసేలా నాయకులు కృషి చేయాలి అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేసి హిందూ ధర్మాన్ని మరింత ముందరకి తీసుకు వెళ్లేలా చర్యలు చేపట్టాలి అన్నారు. రాష్ట్రంలో నిరుపేద బ్రాహ్మణులకు ప్రభుత్వం ద్వారా ఇళ్ల పట్టాలు ఇప్పించేలా కృషి చేయాలని ఆనంద సూర్యకు సూచించారు. సమావేశం అనంతరం మచిలీపట్నం నుండి వెళ్లిన బ్రాహ్మణ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం విశేష కృషి చేసిన ఆనంద సూర్యను సభాముఖంగా అభినందించి సత్కరించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఆనంద సూర్య రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణులకు ఎటువంటి సమస్యలు ఉన్న తెలియజేసిన ఎడల ప్రభుత్వం ద్వారా ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు.

# భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు ప్రకృతిని కాపాడుకోవాలి - జిల్లా ఎస్పీ తుషార్ డూడి





**బాపట్ల,కలంకౌంటర్ :** ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ పాటిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ప్రజలకు సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో చెరుకుపల్లిలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (IDPS) కు చెందిన విద్యార్థులు, నిర్వాహకులు జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసారు. జిల్లా ఎస్పీ పాఠశాల విద్యార్థులు, నిర్వాహకులు ఏప్రిల్ 22 తేది వరల్డ్ ఎర్త్ డే పురస్కరించుకొని ప్రజలకు పర్యావరణ స్పృహ బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వరల్డ్ ఎర్త్ డే ను పురస్కరించుకొని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు నిర్వాహకులు కలిసి పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత ప్రజలకు గుర్తు చేసే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి పై కాలుష్య సమస్య తీవ్రంగా మారిపోయిందన్నారు. ఇది ప్రకృతికి ఎంతో హాని కలిగిస్తుందన్నారు. భూమిని రక్షించడం మన బాధ్యత ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు జీవనశైలిలో మార్పులు తీసుకురావాలన్నారు. పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం నుండి భూమిపై ఉన్న జీవరాసులు, చెట్లు కాపాడుకోవాలన్నారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ పాటిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. వాటి స్థానంలో త్వరగా భూమిలో కలిసిపోయే పదార్థాలతో తయారుచేసే కవర్ లు, సంచులను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు ఏడుకొండలు రెడ్డి, వందన శర్మ, సుభాష్ చంద్ర బోస్, శివ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు అండగా నిలబడతాం: ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్





**అమరావతి,కలంకౌంటర్ :** ఉపాధ్యాయులందరికీ జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కార్యదర్శి ఎమ్మెల్సీ పిడుగు ప్రసాద్ అన్నారు మంగళవారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో ఉపాధ్యాయ నాయకులు ఎమ్మెల్సీ ని కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీమాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఇరవైఐదు వేలకు పైగా ప్రభుత్వ ఉపాధ్యాయులు పవన్ కళ్యాణ్ కు అండగా నిలబడేలా కృషిచేసి, వారందరిని ఒకే తాటిపైకి తీసుకువచ్చి సరికొత్త యూనియన్ దిశగా ముందుకు సాగుతున్న ఉపాధ్యాయ నాయకులు అప్పినేడి వెంకట రామాంజనేయులు ( రాము) కృషి అభినందనీయమని అన్నారు. ఈ విషయం పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనే ఉపాధ్యాయ యూనియన్ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఉపాధ్యాయులు అంటే అమితమైన గౌరవాభిమానాలు ఉన్నాయని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్సీ హరిప్రసాద్ దుశ్శాలువా తో సత్కరించి మొక్కను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, ఇబాధతుల్లా , మధు కిరణ్, వెంకట్ , శ్రీనివాసరావు, రవీంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఆధునిక యంత్రాలు పంపిణీ చేసిన ఏం ఎల్ ఏ






**తిరువూరు,కలంకౌంటర్ :** తిరువూరు పట్టణంలో ఏ ఏం సి మార్కెట్ యార్డు లో అర్హులైన రైతులకు సబ్సిడీ కింద మంజూరైన ఆధునిక యంత్రాలు రోటావేటర్లు, కల్టివేటర్లు ,పవర్ స్ప్రేయర్లు పంపిణీ చేసిన శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాస్ రావు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ మనం చెప్పుకునే ఐటీతో పాటు వ్యవసాయ రంగాన్ని కూడా ఆధునిక పద్ధతులు ద్వారా వ్యవసాయం చేస్తే అధిక ఉత్పత్తి, సమయం ,డబ్బు ఆదా అవుతుందని నిరూపించిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు . ఆధునిక యంత్రాల ద్వారా రైతన్నలకు అనేక ఉపయోగాలు ఉన్నాయని ప్రభుత్వం దీనిలో దృష్టిలో పెట్టుకొని సబ్సిడీ కింద అర్హులైన రైతులకు యంత్రాలను పంపిణీ చేస్తుందన్నారు.

# మొక్కలు నాటే కార్యక్రమం




**అనకాపల్లి,కలంకౌంటర్ :** ఆర్యవైశ్య మహాసభ అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం ఆధ్వర్యంలో వరల్డ్ ఎర్త్ డే సందర్భంగా జడ్పీ హైస్కూల్ బి బి పట్నం లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు .అనకాపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ సి ఎస్ కుమార్ , రాష్ట్ర అడిషనల్ సెక్రటరీ సుతాపల్లి శ్రావణ్ , నర్సీపట్నం ఆర్యవైశ్య మహాసభ ప్రెసిడెంట్ పెనుగొండ రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితులకు అంత్యోదయ కార్డులు అందజేసిన మంత్రి నాదెండ్ల

- పోలవరం ఆర్ అండ్ ఆర్ కాలనీలో మంత్రి నాదెండ్ల పర్యటన
- నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా
- నిర్వాసితుల త్యాగాలను కూటమి ప్రభుత్వం మర్చిపోదని స్పష్టీకరణ






**పోలవరం,కలంకౌంటర్ :** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన జీవన పరిస్థితులు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం రెడ్డి గణపవరంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు అంత్యోదయ అన్న యోజన కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి తమ భూములు త్యాగంచేసిన 35 వేల మంది నిర్వాసితుల త్యాగాలను తమ ప్రభుత్వం ఎప్పటికీ మరచిపోదని, వారిని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందన్నారు. నిర్వాసితులకు ఆహార భద్రతాకీ అంత్యోదయ అన్నా యోజన కార్డులు అందజేసి వారికి ప్రతినెలా 35 కేజీల బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నామన్నారు. నిర్వాసితుల కుటుంబాలలోని య-ువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ఇందుకోసం ప్రత్యేక సర్వేని నిర్వహిస్తామన్నారు. పునరావాస కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యా, వైద్యం తదితర మౌలిక సదుపాయాలను ఆరు నెలలులోగా కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. గిరిజనులతో మంత్రి నాదెండ్ల ఆటా పాటా... బర్రింకలపాడులో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్ కి గిరిజన ప్రజలు గిరిజన సాంప్రదాయ నృత్యాలు, సంగీతాలతో స్వాగతం పలికారు. వారి నాట్యానికి ముగ్ధుడైన మంత్రి వారి వద్ద ఉన్న కొమ్ములు ధరించి వారితో కలిసి నృత్యం చేశారు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తదితరులు కూడా గిరిజనుల ఆనందంలో పాలుపంచుకున్నారు.

# నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి..

- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.



**విజయవాడ,కలంకౌంటర్ :** నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పరీక్ష కేంద్రాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. మే 4వ తేదీన నిర్వహించే నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షకు చేపట్టవలసిన ఏర్పాట్ల పై మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ క్యాంప్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ పరీక్షకు సుమారు13 వేల మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. మే 4వ తేదిన ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారని పరీక్ష నిర్వహణకు నగర పరిధిలో 28 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశార న్నారు. పరీక్షలను సజావుగా, ప్రశాంత వాతావర ణంలో నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాల ని.. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, తాగునీరుకు ఇబ్బంది లేకుండా చూడాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్ష వ్రాసేందుకు వీలుగా ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను ముందస్తు పరిశీలన చేయాలని జిల్లా కలెక్టరు లక్ష్మీశ అధికారులకు సూచించారు. సమావేశంలో డీఈవో యూవీ సుబ్బారావు, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్, సిటీ కో%-%ఆర్డినేటర్ ఎస్.అదిశేష శర్మ, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

# గ్రంధాలయాలను అభివృద్ధి పరచాలి

## గ్రంధాలయ ఉద్యమకారుల పిలుపు





**నరసరావుపేట,కలంకౌంటర్ :** నరసరావుపేటలో గ్రంధాలయ ఉద్యమం, గ్రంధాలయాల సమస్యలు, పరిష్కారం, ప్రభుత్వానికి పలు సూచనలు చేసే ఉద్దేశంతో నరసరావుపేటలో శ్రీనాథ సాహితీ పరిషత్ , ఆంధ్ర చైతన్య గ్రూప్ ఆధ్వర్యంలో స్వర్ణ చిన రామిరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగి0ది . ఈ సమావేశానికి గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక రాష్ట్ర కన్వీనర్ వల్లూరి శివప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలకు 8 శాతం గ్రంధాలయాల పన్ను లను ప్రజలు చెల్లిస్తున్నారని , దాని ఉద్దేశం ప్రభుత్వాలు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు విజ్ఞానాన్ని అందించే విధంగా తోడ్పడాలని ఎన్నో పుస్తకాలను కొనుగోలు చేసి గ్రంథాలయాల్లో ఉంచాలని ఇంకా విద్యుత్ సౌకర్యము ,మరుగుదొడ్ల సౌకర్యము, డిజిటల్ లైబ్రరీల నిర్వహణ చేపట్టాలనేది ప్రధానమైన ఉద్దేశ్యం .అయితే ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 27వ తేదీన విజయవాడలో రాష్ట్రస్థాయి సదస్సును ఏర్పాటు చేసినట్లు పల్నాడు జిల్లా నుంచి ఎక్కువ మంది హాజరయ్యి సదస్సును జయప్రదం చేయవలసిందిగా కోరుతూ పల్నాడు జిల్లాలో గ్రంధాలయాల అభ్యున్నతికి పాల్పడుతున్న రామిరెడ్డిని అభినందించారు. సమావేశ అధ్యక్షులు చినరామిరెడ్డి మాట్లాడుతూ గ్రంధాలయాల అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్నామని ,విద్యార్థులకు పుస్తకాల పట్ల మక్కువ పెంపొందించే విధంగా అనేక సమావేశాలను, సెమినార్లను నిర్వహిస్తున్నట్లు, లైబ్రరీ హాల్లో ఇప్పటికే ఎన్నో సమావేశాలను నిర్వహించమని దాత ల సహకారంతో పోటీ పరీక్షల పుస్తకాలను ,ప్రముఖమైన పుస్తకాలను, గ్రంధాలయాల్లో ఏర్పాటు చేశామని, గ్రంధాలయాల అభివృద్ధి కోసం చేసే ఏ వేదికల తో నైనా సరే కలిసి తప్పనిసరిగా కలసి పని చేస్తామని , విజయవాడలో జరిగే సమావేశానికి హాజరు అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పునర్వికాస వేదికకు పల్నాడు జిల్లాస్థాయి అడహాక్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ కి జిల్లా కన్వీనర్ గా స్వర్ణ చినరామిరెడ్డి, కో.కన్వీనర్ గా షేక్. బాజీ, సభ్యులు గా బత్తుల మురళి, ఈవూరి వెంకటరెడ్డి, డి.వెంకటేష్, ఎస్.వి.చలమారెడ్డి, మామిళ్ల. కృష్ణయ్య, కె.వీరబ్రహ్మాచారి, కె. యం.ఎల్.ప్రసాద్ , వి.వి.ఎల్.రవికిరణ్, పి.వీరబ్రహ్మం లను సభ్యులుగా ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర కన్వీనర్ వల్లూరి శివప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అరసం రాష్ట్ర కార్యదర్శి శరత్ చంద్ర జ్యోతిశ్రీ రాష్ట్ర ఉద్యమాల చరిత్ర లో పల్నాడు జిల్లా కు ప్రత్యేక స్థానం ఉందని, నయాగరా కవులు, అనిశెట్టి సుబ్బారావు లాంటి గొప్ప సాహిత్య రచయితలు ఉన్న ప్రాంతమని కొనియాడారు.ఈ సమావేశం లో అరసం జిల్లా కార్యదర్శి కోసూరి రవికుమార్ అందరూ పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం కావాలని ఆకాంక్షించారు.





**గుంటూరు అర్బన్ జిల్లా అధ్యక్షుడు రవి కుమారుడు వివాహ మహోత్సవం జరిగిన టీటీడీ కళ్యాణ మండపంలో వధూ వరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ, తదితరులు. అనంతరం రామాలయం స్వామివారిని దర్శించుకున్న నాయకులు.**

–గుంటూరు,కలంకౌంటర్ :



## స్వామి వివేకానంద బోధనలు యువతకు ఆదర్శం..



**కర్లపాలెం (బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** స్వామి వివేకానంద బోధనలు నేటి యువతకు ఆదర్శనీయమని రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు అన్నారు.కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో రాజమండ్రి రామకృష్ణ మిషన్ సహకారంతో కర్లపాలెం భార్గవి హైస్కూలు లో జాగృతి పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రతిభకనబరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు ,భార్గవి స్కూల్ చైర్మన్ పేరాల వెంకట సురేష్ ,ప్రిన్సిపాల్ బాపట్ల లక్ష్మీ , సమితి ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,ఆలపాటి సాంబశివరావు, రావి సు భాష్ రెడ్డి పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతగా, సేవా దృక్పథంతో పనిచేయాలి - ఎమ్మెల్యే ఇంటూరి

**-సచివాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే**



**కందుకూరు,కలంకౌంటర్ :** ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతగా సేవా దృక్పథంతో పనిచేయాలని శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వరరావు అన్నారు.సచివాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు.కందుకూరు మండల పరిధిలోని మాచవరం గ్రామంలో ఉన్న సచివాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో పనిచేసే సిబ్బంది హాజరును ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రజా సమస్యల పై తక్షణమే స్పందించాలని, ప్రజా సంక్షేమమే పరమావధిగా, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా ఉద్యోగులు పని చేయాలని, సమయపాలన విధిగా పాటించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సచివాలయ సిబ్బందికి సూచించారు. అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు.అనంతరం సచివాలయ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్న జ్యోతి ఇతర అధికారులు పాల్గొన్నారు..



## ఏప్రిల్ 30 లోపు రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ కేవైసీ చేయించుకోవాలి - తహ సిల్దార్ పూర్ణచంద్రరావు

**బంటుమిల్లి,కలంకౌంటర్ :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందవలెనన్న రేషన్ కార్డులోని సభ్యులందరూ తప్పనిసరిగా ఏప్రిల్ 30వ తేదీ లోపు ఈ కేవైసీ చేయించుకోవాలని బంటుమిల్లి తహసిల్దార్ కాగిత పూర్ణచంద్రరావు కోరారు. జిల్లా ఉన్నతాధికారుల నుండి వచ్చిన సమాచారం మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కేవైసీ పెండింగ్ లో ఉన్న లబ్ధిదారుల వివరాలు ఎం డి యు ఆపరేటర్లు, ఎఫ్పి షాప్ డీలర్ల వద్ద అలాగే పౌర సరఫరాల ఉప తాసిల్దార్ ల వద్ద అలాగే జిల్లా పౌరసరఫరా ల అధికారిగారి వద్ద ఉంచబడ్డాయని తెలిపారు. కావున ఈ కేవైసీ పూర్తి గాని లబ్ధిదారులు( 5 ఏళ్ల కంటే తక్కువ వయసు కలిగిన వారు మినహాయింపు) జీ ఎస్ డబ్ల్యూఎస్ మొబైల్ యాప్ లో గ్రామ రెవెన్యూ అధికారి, వార్డ్ రెవెన్యూ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్ యొక్క లాగిన్ ద్వారా లేదా ఎండియు ఆపరేటర్ లేదా ఎఫ్పి షాప్ డీలర్ వద్ద అందుబాటులో ఉన్న ఈ పాస్ ద్వారా గాని ఈ కేవైసీ పూర్తి చేయించుకోవాలని బంటుమిల్లి తహసిల్దార్ పూర్ణచందర్రావు విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

## సంకల్పం కార్యక్రమంలో భాగంగా గంజాయి నిర్మూలనపై డీఐజీ గోపీనాథ్ జట్టి స్పష్టమైన ఆదేశాలు




**విశాఖపట్నం,కలంకౌంటర్ :** విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, రేంజ్ పరిధిలోని జిల్లాల ఎస్పీలు , ఇతర పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గంజాయి అక్రమ రవాణా, వినియోగ నియంత్రణ, నిందితుల అరెస్టు, వారి ఆస్తుల జప్తు, డీ–అడిక్షన్, సైబర్ క్రైమ్ మరియు సోషల్ మీడియా కార్యక్రమాలపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. గంజాయి అక్రమ రవాణాలో పాల్గొంటున్న వ్యక్తుల ఆస్తులను గుర్తించి వెంటనే జప్తు చేయాలని ఆదేశించారు. కేసుల్లో ఉన్న నిందితులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని, ప్రజల సహకారంతో సమగ్ర సమాచారం సేకరించాల్సిన అవసరాన్ని ఆయన తెలియజేశారు. గంజాయి రవాణాపై నియంత్రణ కోసం చెక్ పోస్టులు వద్ద నిఘా ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహించాలన్నారు. తప్పించుకుని తిరుగుతున్న నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, వారి పై ఉన్న NBWలు (నాన్ బెయిలబుల్ వారెంట్లు) వెంటనే అమలు చెయ్యమని ఆదేశించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, తక్షణమే చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. గంజాయి కేసులపై జాతీయ నార్కోటిక్స్ బ్యూరో ద్వారా రివార్డు కోసం దరఖాస్తు చేయాలని సూచించారు. ఫోక్సో కేసుల బాధితులకు కలెక్టర్‌ల ద్వారా పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాల్లో నిందితులపై ప్రత్యేక హిస్టరీ షీట్లు తెరవాలని, వారి భద్రత కోసం శక్తి యాప్, శక్తి బృందాల వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. ఆత్మరక్షణ, శిక్షణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలన్నారు. నేరాల నిరోధంలో ఆధునిక సాంకేతికత వాడకాన్ని ప్రాధాన్యతగా గుర్తించి, సీసీటీవీలు మరియు డ్రోన్ల సహాయంతో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. సైబర్ క్రైమ్ మరియు సోషల్ మీడియా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడం అత్యంత అవసరం. సైబర్ మోసాలు పట్ల జాగ్రత్తలు తీసుకోవడం ఎలా అన్న విషయంపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి మరియు సైబర్ క్రైమ్ సంఘటనలు జరిగినప్పుడు వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 వినియోగించుకోవాలి అని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీలు తుహిన్ సిన్హా, అమిత్ బర్దర్, వకుల్ జిందాల్, మహేశ్వర్ రెడ్డి, మాధవ రెడ్డి , ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## లక్ష్య సాధనలో కృషి, పట్టుదలతో పాటు సృజనాత్మకత కూడా అవసరం - జిల్లా ఎస్పీ తుషార్ డూడి





**బాపట్ల,కలంకౌంటర్ :** లక్ష్య సాధనలో కృషి, పట్టుదలతో పాటు సృజనాత్మకత కూడా అవసరమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి విద్యార్థులకు తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లా ఇంకొల్లులోని ఆదర్శ శ్రీ సాయిరామ పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులు ఎస్పీని కలిసేందుకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చినారు. ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించుట కొరకు పాఠశాల యాజమాన్యం వారిని తీసుకొని వచ్చినారు. జిల్లా ఎస్పీ విద్యార్థులతో మాట్లాడి వారు ఎంచుకున్న లక్ష్యాల గురించి, ఉపాధ్యాయులు బోధించే విధానం గురించి ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తులో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్యాలను సాధించడం కోసం అనునిత్యం కృషి చేయాలన్నారు. లక్ష్యాలను చేరుకోవడం కోసం పుస్తకాలతో పాటు, జనరల్ నాలెడ్జ్, ఉపాధ్యాయులు నేర్పించే మెలకువలు ఉపయోగించుకుని కృషి చేయాలన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించడానికి కృషి, పట్టుదల అవసరమన్నారు. వీటితో పాటు సృజనాత్మకత మేళవించి కృషి చేస్తే ఆశించిన ఫలితాలు సులభంగా పొందవచ్చునన్నారు. మనం చదువుపై దృష్టి పెడుతూనే నిర్దేశించుకున్న లక్ష్యం వైపు అడుగులు వేస్తూ ఉండాలన్నారు. ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే క్రమంలో ప్రతి విషయం గురించి పరిశోధనాత్మకంగా విశ్లేషించుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి తన ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు. వేసవి సెలవులను ప్రతి ఒక్కరు ఆహ్లాదకరంగా గడిపి రాబోయే విద్య సంవత్సరంలో మరింత ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మరియు డైరెక్టర్ తోటకూర విజయభాస్కర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అవంతి, శ్రావణి, శ్రీలక్ష్మి, అస్మత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలి

**● నాలుగు మండలాల్లో 5,905 దరఖాస్తులు ● మే మొదటివారంలో మరో 28 మండలాల్లో భూభారతి పైలట్ ● యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక ● ప్రతిసోమవారం బిల్లుల చెల్లింపు ● 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారి పర్యవేక్షణ ● ఎల్ ఆర్ ఎస్ గడువు పెంచబోం ● రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్,కలంకౌంటర్ :** ప్రభుత్వ ఆలోచనలు , ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తెలంగాణ సచివాలయం నుంచి మంగళవారం చీఫ్ సెక్రటరీ శాంతికుమారితో కలిసి భూభారతి , ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలుచేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్లకు సూచించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్ లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈనెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండలాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. దీనికిముందు ఆ నాలుగు మండలాల్లోని తహశీల్దార్ నేతృత్వంలోని అధికారుల బృందం, ఈ 28 మండలాల్లోని తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, మరో ఇద్దరు అధికారులకు భూభారతి చట్టంపై వర్క్‌షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో 605 మండలాలకు గాను 159 మండలాల్లో భూభారతిపై అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. సిసిఎల్ఎ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను కూడా పైలట్ మండలాల్లోని రెవెన్యూ సదస్సులలో చేర్చాలని సూచించారు.

**యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక..**వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మే మొదటివారంలోగా పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. నియోజక వర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్ధిదారులను ఎంపిక చేయాలని, 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని, అనర్హులను ఎంపిక చేస్తే ఆ గెజిటెడ్ అధికారిదే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నిర్మాణదశలను బట్టి లబ్ధిదారులకు ప్రతి సోమవారం వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమచేయాలని సూచించారు. లబ్ధిదారులకు తక్కువ ధరకు స్టీల్ సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఆదిలాబాద్ , జగిత్యాల , నిజామాబాద్ వనపర్తి మంచిర్యాల గద్వాల మొత్తం 11 జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ఆశించిన స్థాయిలో లేదని మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.

# 25 న ప్రమాణ స్వీకారం



**కొండపల్లి,కలంకౌంటర్ :** ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండల ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం 25 న సాయంత్రం ఏడు గంటలకు కొండపల్లిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో నిర్వహించబడుతుందని కొండపల్లిలోని మాజేటి అనిల్ షాపు లో నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కలిసి తీర్మానించారు. ఈ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి నాళ్ళ చిన సత్యంబాబు విజ్ఞప్తి చేశారు.

# టంగుటూరు ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**టంగుటూరు, కలంకౌంటర్ :** టంగుటూరు కొండేపి రోడ్ లోని నూతనంగా ప్రారంభించిన స్విమ్స్ వైద్యశాల డాక్టర్ అనపర్తి శ్రీనివాసరావు ఎంబిబిఎస్ ని టంగుటూరు పరిసర ప్రాంతాల మనం ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు మంగళవారం కలిసి ఘనంగా సన్మానించారు. టంగుటూరు గ్రామంలో పేదలకు అందుబాటులో మెరుగైన వైద్యం అందించుటకు ముందుకొచ్చిన డాక్టర్ ఏ శ్రీనివాసరావు పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకువైద్య నిమిత్తం ప్రజలకు మెరుగైన సేవలు అందించటానికి టంగుటూరులో హాస్పిటల్ స్థాపిఇచ్చినందుకు అభినందనలు తెలిపారు అలానే మండలంలో వివిధ గ్రామాల్లో ప్రజలు హాస్పటల్ కు వచ్చే విధంగా తమ ఆర్గనైజేషన్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని ఆయనకు మనం ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో పి సురేష్ రెడ్డి ఎస్ కె మాబు సు భాని దేవరపల్లి చంద్ర కిరణ్ వినాయక ప్రసాద్ మాల్యాద్రి వెంకట్రావు మరియు సంఘ సభ్యులు పాల్గొని అభినందనలు తెలిపారు

# పోర్టు పనులపై హర్షం.. నిజమవుతున్న బందరు పోర్ట్ కల










**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ, మచిలీపట్నం చరిత్ర రాసిన డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ సిలార్ , నోబుల్ కాలేజీ విశ్రాంత ప్రధాన అధ్యాపకులు మద్దాల సువర్ణ రాజు బృందం పోర్టు పనులు పరిశీలించారు. మంగళవారం 3 గంటల పాటు వాకాలమ్మ గుడి ఎదురు రోడ్డులో రెండు కిలోమీటర్ల ప్రయాణం చేయగా, బందరు పోర్ట్ నిర్మాణం పనులు చూసి మాకు చాలా సంతోషము ఆశ్చర్యం కలిగింది. బయట ప్రపంచానికి తెలియని విధంగా చాలా త్వరితగతిన కొన్ని వేలమంది ఉద్యోగులు, కొన్ని వందల వాహనాలు, వందల స్థాయిలో క్రేనులతో పోర్టు పనులు జరగటం ప్రత్యక్షంగా చూశామని, నేటి తరానికి బందర్ పోర్ట్ చూసే అదృష్టం వస్తుంది. మచిలీపట్నం చరిత్ర మారబోతుంది. బందర్ పోర్టు పనులు వేగవంతం చేస్తున్న మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి ,రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ,మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు ,బండి రామకృష్ణ కి ఈ బృందం ధన్యవాదాలు తెలియజేశారు.

కలంకౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
కలంకౌంటర్ దినపత్రిక లో యాడ్స్ కోసం సంప్రదించండి..
సెల్ : 9346935672







Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com